# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>24.12.2025.</u>**

## <u>రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి NHAI రీజినల్ ఆఫీసర్ గారితో చర్చించిన ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్.గారు</u>

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్. గారు మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు బాలమురళీకృష్ణ గారు, రామారావు గారు, సత్య రమేష్ గారు, కిషోర్ బాబు గార్లు

ఈ రోజు కృష్ణ లంక పోలీసు స్టేషన్ పరిదిలోని ఎన్.హెచ్.ఐ.ఏ. కార్యలయం నందు రీజినల్ ఆఫీసర్ శ్రీ రాకేశ్ కుమార్ సింగ్ ఐ.ఈ.ఎస్. గారిని కలవడం జరిగింది.

ఈ నేపథ్యంలో నేషనల్ హైవే రహధారుల పై రోడ్డు ప్రమాదాల నివారణ కు మరియు ట్రాఫిక్ రద్దీ తగ్గించడం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్. గారు మరియు ఇన్స్పెక్టర్ గార్లు ఎన్.హెచ్.ఏ.ఐ కార్యలయం నందు రీజినల్ ఆఫీసర్ శ్రీ రాకేశ్ కుమార్ సింగ్ ఐ.ఈ.ఎస్ గారితో కూలంకషంగా చర్చించడం జరిగింది.

అదేవిధంగా నేతాజీ బ్రిడ్జ్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఒక సబ్ వే ను నిర్మించాలని మరియు ఎనికెపాడు సమీపంలో ఒక క్రేన్ ను ఏర్పాటు చేయాలని కొరడమైనది. దీనిపై రీజినల్ ఆఫీసర్ గారు సానుకూలంగా స్పంధిస్తూ సుముఖత వ్యక్తం చేశారు.

* * *